# భగవంతునియొక్క అంశమే జీవాత్మ

సర్వ మృగములందు సామాన్య తెలివుండు
భుక్తి భోగములన్ని పొందుచుండు
అట్టి తెలివియున్న నరుడు మృగమెకదా
మనిషికాదు వాడు మహిని పుత్ర

దేవు నెఱుగునట్టి తెలివి ఒక్కటెచాలు
తత్తరంపు తెలివి తట్టెదేల?
దేవునెఱుగనట్టి తెలివేమి తెలివయా
పొట్టకూటికొరకు గిట్టు తెలివి

ప్రేమ స్వరూపులారా!

ప్రతి మానవునియందు రెండు విధములైన స్వభావములుంటున్నవి. ఒకటి యిష్టము, రెండవది అయిష్టము. ఒకటి ప్రీతి, రెండవది అప్రీతి. దీనినే శాస్త్రము 'ద్వంద్వము' అని చెబుతూ వచ్చింది. ఇట్టి యిష్టాయిష్టములనే వేదాంత పరిభాషయందు 'సన్నికర్ష', 'విప్రకర్ష' అని వ్యవహరించడం జరిగింది. సన్నికర్ష అనగా ఒక వస్తువు దూరముగా నున్న మరొక వస్తువును దగ్గరకు ఆకర్షించుకోటం. అదే విధముగనే ఒక మనిషి దూరముగా నున్న మరొక మనిషిని తన దగ్గరకు ఆకర్షించుకోటం. విప్రకర్ష అనగా సమీపమునందున్న ఒక వస్తువును తననుండి దూరము చేయటమే. ఈ రెండింటియొక్క సంబంధ బాంధవ్యమును పురస్కరించుకొనియే మానవుడు జగత్తునందు తన జీవితమును సాగించుకుంటూ వస్తున్నాడు.

sri sathyasai vachanamrutam

ఈ సన్నికర్షనే పరమభక్తిగా భావిస్తూ వచ్చారు. భక్తి అనే పదము 'భజ్' అనే ధాతువునుండి పుట్టినది. 'భజ్' అనగా 'కొలువు' అని ఒక అర్థము. భయముతోకూడిన స్నేహమని మరొక అర్థము. ఈ విధమైన భక్తి ప్రపత్తులను చాటే నిమిత్తమై కొన్ని విధములైన ఆదర్శములను, ఆధారములను అప్పుడప్పుడు అవతారములు జగత్తునకు అందిస్తుంటాయి. భక్తి అనగా భగవంతుని కొలవడమని (ఆరాధించడమని)గాని, ప్రేమతో, స్నేహముతో భగవంతుని అనుభవించటమనిగానీ అర్థమని లౌకిక ప్రపత్తివల్ల భావిస్తూ వస్తున్నారు. వైదిక సాంప్రదాయముగా దీనిని అనుభవిస్తూ వస్తున్నారు. ఆచరిస్తూ వస్తున్నారు. కానీ నిజమైన భక్తికి ఈ అర్థములకు యేమాత్రము సంబంధము లేదు.

**భక్తుడు, భగవంతుడు వేరు కాదు**

భగవంతునియొక్క అంశమే జీవాత్మ అనే తత్త్వాన్ని గాఢముగా విశ్వసించినప్పుడే నిజమైన భక్తియొక్క విషయము గుర్తించటానికి వీలవుతుంది. భగవంతుడు బింబము, భక్తుడు ప్రతిబింబము. పరమాత్మయొక్క అంశమే జీవుడనే సత్యాన్ని ప్రప్రథమములో మనము గుర్తించవలె. భగవంతుడు వేరు, భక్తుడు వేరు అనే భావము వుండినంతవరకు యిది భక్తి అనిపించుకోదు. ఇట్టి భేదము వుండినంతవరకుకూడను భగవంతుని శాశ్వతముగా కొలచలేడు. అందువలననే భక్తులు కొంతకాలము భజనలు, ధ్యానములు, జపములు, యోగములు చేసి, క్రమక్రమేణా భక్తి ప్రపత్తులు సన్నగిల్లుతూ కడపటికి భగవంతునియందు తమకు గల విశ్వాసమునే కోల్పోతూ వస్తున్నారు. అందుకు కారణము, 'భగవంతుడు వేరు, నేను వేరు' అనే భేదభావమే! ఇట్టి భేదము వుండిన వ్యక్తి భక్తుడు కానేరడు. అగ్నినుండి వెలువడిన అగ్నికణములు అగ్నికంటే వేరుకాదని గుర్తించాలి. అగ్నికి యేవిధముగా దహనశక్తి, తేజస్సు వున్నవో ఆ శక్తులు యీ విస్ఫులింగమునకుకూడా వున్నవి. అదే విధముగాభగవంతునియొక్క అంశమైన భక్తునియందుకూడను భగవంతునియొక్క స్వభావములైన సత్‌చిత్ ఆనందములు ఆవిర్భవించి వుండాలి. భగవంతుడు ప్రేమస్వరూపుడు. కనుక, తన ప్రతిబింబమైన భక్తుడుకూడను యిట్టి ప్రేమనే నిరంతరము అనుభవిస్తూ వుండాలి కాని యీ క్రోధము, ద్వేషము, అసూయ, దంభము,



sri sathyasai vachanamrutam

అహంకారము యిలాంటి దుర్గుణములు ఎలా పెంచుకోగలడనే సందేహము కలుగవచ్చు. దీనికి కారణము జీవునియందువున్న ప్రేమ బహిర్ముఖమైన విషయములందు ప్రవేశించటంచేత హృదయము మాలిన్యమవుతున్నది. ఈ మలినమైన హృదయమందు భగవత్ ముద్ర స్పష్టముగా గోచరించుటకు వీలుకాదు. భగవంతుని ప్రతిబింబమైన భక్తుని ప్రేమ సర్వవ్యాపకత్వాన్ని, సర్వజ్ఞత్వాన్ని, సర్వశక్తిత్వాన్ని గుర్తించినప్పుడే భగవత్ తత్త్వము సుస్పష్టముగా గుర్తించుటకు వీలవుతుంది. మానవుడు తనయందు దైవత్వము వుండినప్పటికిని తాను గుర్తించుకోలేని ఆశక్తుడైపోతున్నాడు. అందుకు కారణము, భిన్నత్వమే. ఫలములోని మధురరసము తనను తాను యెరుగునా? పువ్వులోని మకరందము తీగలనుభవించునా? గ్రంథములోని మధురరసం పుస్తకమనుభవించునా? పండు వృక్షమునందే పుట్టినది. కాని ఆ పండుయొక్క మాధుర్యము వృక్షము యేమాత్రము యెరుగలేదు. పువ్వులలో మధురమైన మకరందము వున్నది. కాని, తీగలు ఆ మాధుర్యమును అనుభవించలేవు.

**తరువ తరువ పుట్టు తరువున అనలంబు**
**తరువ తరువ బుట్టు దధిని ఘృతము**
**తరువ తరువ బుట్టు తనువున తత్త్వంబు**

పాలలో వెన్న వుంటున్నదిగానీ ఆ పాలను మథించినప్పుడే వెన్న మనకు సాక్షాత్కరిస్తుంది. పాలను మథించక అందులో వున్న వెన్న మనకు కనుపించదు. అదే విధముగనే మానవునియందు పవిత్రమైన దివ్యత్వము వుంటున్నది. దానిని విచారణద్వారా, సాధనద్వారా, పవిత్రమైన ప్రేమద్వారా మనము ఆవిర్భవింపజేసుకోవాలి.

**గోపికల భక్తియందలి మాధుర్యము**

మనము దైవాంశమన్న సత్యాన్ని చక్కగా గుర్తించినప్పుడే భక్తియొక్క అంతరార్థము మనము చక్కగా గుర్తించటానికి వీలవుతుంది. అట్టి సంబంధములేక దైవముకంటే మనము వేరైనవారుగా భావించినంత కాలము ఎన్ని విధములైన సాధనలు సల్పినప్పటికిని యిందులో యేమాత్రము దివ్యమైన ఆనందమును మనము అనుభవించలేము. కనుక,

sri sathyasaivacharamrutam

సన్నికర్షమనే యీ యొక్క భక్తిని ప్రప్రథమములో పెద్దలను చూచి గౌరవించటము వారిని అన్ని విధములా ప్రేమించటము, వారికి స్వాగతములు పలకటము యీలాంటి పవిత్రమైన కార్యములద్వారా ప్రకటింప జేయాలి. పెద్దలయందు వినయవిధేయతలు ప్రకటించాలి. మనతో సమానులను చూచినప్పుడు వారిని ప్రేమించాలి. వారితో స్నేహము గావించుకోవాలి. మనకంటే చిన్నవారిని చూచి దయతో కరుణతో వారిని అన్ని విధములుగా ఆదరించాలి. ఈ విధముగా వారిని ఆదరించినప్పుడే మనలో వుండిన దివ్యత్వాన్ని మనము చక్కగా గుర్తించుకున్నవారమవుతాము. విచక్షణా జ్ఞానమును పెంపొందించుకోవాలి. అప్పుడే మనయందు వున్న దివ్యత్వమును మనము కొంతవరకు పోషించుకున్నవారము కాగలము. మనయందు మాత్రమే కాక సర్వత్ర దైవత్వము వున్నదనే సత్యాన్నికూడను మనము గుర్తించాలి. దైవముయొక్క సర్వజ్ఞత్వాన్ని మనము ప్రకటించాలి. ఈ విధమైన దివ్యత్వాన్ని అనుభవించి, ఆనందించి ప్రపంచమునకు అందించినవారే గోపగోపాలురు. ప్రేమ చాలా మధురమైనది. అది దివ్యమైనది, అమృతమైనది. అట్టి అమృతత్వాన్ని అనుభవించినప్పుడే మనము అమరత్వమును పొందగలమనే విశ్వాసము వారిది. అట్టి ప్రేమ, అట్టి మాధుర్యము ఒక భక్తియందు మాత్రమే వుంటున్నవి. ఇట్టి భక్తిని అనుభవించుటకు యెట్టి సాధనలు మనము చేయనక్కరలేదు. ఎట్టి శ్రమలను మనము అనుభవించనక్కరలేదు. కర్మ, జ్ఞాన, యోగాదులకు అనేక విధములైన శ్రమలు మనము అనుభవించవలసి వస్తుంది. లోక కళ్యాణార్థమై, యిహపరముల నిమిత్తమై, స్వసుఖనిమిత్తమై అనేక విధములైన యజ్ఞయాగాది క్రతువుల నాచరించి దాన ధర్మ తపస్సాదులనుకూడను ఆచరించి, దైవత్వమును పొందుటకు ప్రయత్నిస్తూ వచ్చారు, కొందరు కర్మజీవులు. కానీ, యజ్ఞయాగాది క్రతువులు, దాన ధర్మాది తపస్సులు ఆచరించటం సామాన్య మానవులకు అంత సాధ్యమయ్యేది కాదు. ఇది కర్మమార్గమునకు సంబంధించినది.

**సాధ్య భక్తికి మూలాధారము విశ్వాసము**

ఇక జ్ఞానమార్గమునందు నిత్యానిత్యవిషయ పరిశీలన సల్పి, సర్వత్ర వుండిన దైవత్వము

srisathyasaivachanamrutam

ఒక్కటే అనే దానిని గుర్తించి అనిత్యమైన జగత్తునందు అనగా సంసారమునందు బంధితుడు కాకుండా తప్పించుకొనుటకు ప్రయత్నించువాడే జ్ఞాని. ఇంద్రియములను నిగ్రహించి, కఠినమైన సాధనలు సల్పి, ఏకత్వాన్ని అనుభవించి, దివ్యత్వమును గుర్తించటమే యోగసాధన. ఇటువంటి సాధనలు అంత సులభమైనవి కాదు. దీనినే పతంజలి 'యోగః చిత్తవృత్తి నిరోధకః' అన్నాడు. ఒక్క క్షణమైనా యింద్రియములను నిగ్రహించుకోలేని మనము శాశ్వతముగా నిగ్రహించుకోటము యెంత కఠినమైన పని? ఇది చెప్పుట సులభమేగాని, చేయుట కష్టము. కనుక, యీ యోగమార్గముగానీ, కర్మమార్గముగానీ, జ్ఞానమార్గముగాని సామాన్య మానవులకు అసాధ్యమైనవి. కులమత భేదములు లేక వయో భేదము లేక, ఏ విధమైన నిష్టలు లేక కఠినమైన సాధనలు సల్పక, అతి సులభమైన మార్గములో భగవంతుని పొందగలిగే భక్తి మార్గము ఒక్కటే పవిత్రమైన మార్గము. కనుక, నిరంతరముకూడను భగవంతుని పొంది వుండటమే అమృతత్వమని ప్రపంచమునకు చాటుతూ వచ్చారు. జలము లేక యే విధముగా మత్స్యములు జీవించలేవో, అట్లే దైవము లేక భక్తుడు జీవించలేడు. ఒక్క క్షణమైనాకూడను భగవంతుని వదలి వుండలేడు. ఇదియే అవినాభావసంబంధమనే సత్యాన్ని గోపికలు చాటుతూ వచ్చారు. కనుకనే, ఆనాటినుండి గోపికలు దైవత్వముతో ఏకత్వాన్ని అనుభవించే నిమిత్తమై అనేక విధములైన శ్రమలకు ఓర్చుకున్నారు. దీనినే సాధ్య భక్తి అని వర్ణించడం జరిగింది. దీనినే పరమ భక్తి అనికూడా అన్నారు. దీనినే అనన్య భక్తి అనికూడ పిల్చారు. ఎక్కడ మనకు పరిపూర్ణమైన విశ్వాసముండునో అక్కడే ప్రేమ అభివృద్ధి అవుతుంది. ఎక్కడ ప్రేమ వుండునో అక్కడే శ్రద్ధకూడను అభివృద్ధి పొందుతుంది. ఎక్కడ శ్రద్ధ వుండునో అక్కడే మనకు జ్ఞానము లభిస్తుంది. జ్ఞానము లభించినప్పుడే సాధనలు సలుపుతాము. సాధన సల్పిన తరువాతనే సాధ్యము యేర్పడుతుంది. సాధ్య భక్తికి మూలాధారము విశ్వాసము. కనుక, విశ్వాసముద్వారానే ప్రేమను అభివృద్ధి పరచుకోవాలి. ప్రేమ, విశ్వాసములు రెండూ లేక దైవత్వమును మనము యేనాటికి అనుభవించలేము, తెలుసుకోలేము.

రాత్రింబవలు యే అవస్థలకైనా యేమాత్రము వెరువక దివ్యత్వమైన కృష్ణుని పొందాలని గోపికలు, గోపాలురు పరిపరివిధములుగా పరితపించారు. మధురమోహన

sri sathyasai vachanamrutam

మురళీనాదమును విన్నంత మాత్రమున వారు మైమరచి ఉన్మత్తులై ప్రేమోన్మత్తులై అడవులంతా తిరిగారు. అర్థరాత్రి సమయమునందుకూడను తమలోతాము కృష్ణుని మురళీనాదమును తాదాత్మ్యభావనతో అనుభవించటముచేతనే తమతమ గృహములు వీడి ఉద్యానవనములందు ప్రవేశిస్తూ వచ్చారు. అర్థరాత్రి సమయములో బృందావనమున కృష్ణుడు యెక్కడ కనుపిస్తాడు? వారి హృదయవాసియైన కృష్ణుడే వారిముందు సాక్షాత్కరించి యీ విధమైన మధురగానము వినిపిస్తూ వచ్చాడు. అంతకుముందు ప్రతి వృక్షమునందు, ప్రతి పువ్వునందు, ప్రతి మొక్కయందు కృష్ణుడు వున్నాడో యేమో అనే ఆవేదనతో వారు విచారణ సలుపుతూ వచ్చారు. కానీ, ఆ పొదలు, వృక్షములకు కృష్ణుని రూపము తెలియకపోవచ్చుననే సందేహముతో కృష్ణుని వర్ణిస్తూ అలాంటివాడు, యిలాంటివాడు అని చెబుతూ వచ్చారు.

**నల్లనివాడు పద్మనయనంబులవాడు కృపారసంబు పై**
**జల్లెడివాడు మౌళిపరిసర్పిత పింఛమువాడు నవ్వు రా**
**జిల్లెడు మోమువాడొకడుచెల్వల మానధనంబు దోచెనో**
**మల్లియలార! మీ పొదలమాటున లేడుగదమ్మ చెప్పరే!**

ఈ విధముగా వారియొక్క పరితాపము కృష్ణ పరమాత్ముని సర్వవ్యాపకత్వాన్ని ప్రపంచమునకు చాటుతూ వచ్చిందేగాని ఆయన తమయందు లేడు ఏ పొదలయందో వున్నాడని అజ్ఞానముతో వెదకటము గోపికలయొక్క స్వభావముకాదు. గోపికలయొక్క భక్తి ప్రపత్తులు ఒక్క కృష్ణునికి తప్ప అన్యులకు యేమాత్రము తెలియవు.

**ఉద్ధవునికి గోపికల జ్ఞానబోధ**

ఒకానొక సమయములోపల నేను పండితుడననే అహంకారముచేత ఉద్ధవుడు వ్రేపల్లెలో ప్రవేశించి గోపికలకు యేదో ఒక యోగము బోధిస్తానని ప్రచారము చేస్తూ వచ్చాడు. గోపికలు చేరారు. ఏ యోగము చెప్పుతాడో తమ యోగమునకు యేమాత్రముకూడను అడ్డులేకుండా నిరంతరము కృష్ణునితో సంయోగమయ్యే యోగమేమైనా చెబుతాడనే ఆశతో గోపికలు పరుగెత్తి వచ్చారు. అందులో ఒక గోపిక

srisathyasaivachanamrutam

ఉద్ధవుని ప్రశ్నించిది, "అయ్యా! మహానుభావా! మీరెవరో మాకు అక్కరలేదు. మీ ఉపదేశము మాకు కృష్ణునితో సంయోగము కలిగిస్తుందా లేక వియోగము కలిగిస్తుందా మొట్టమొదట దానిని తెలుపమ"ంది. "భగవంతుని తెలిపే యోగమును గురించి మీకు తెలుపటానికి వచ్చాన"ని చెప్పాడు ఉద్ధవుడు. అప్పుడు గోపికలందరు ముక్తకంఠముతో "మాకు ఏ యోగము అవసరంలేదు. యీ ప్రపంచము, యీ భోగము అక్కరలేదు. కృష్ణునితో సంయోగము మాత్రమే మాకు కావాల"న్నారు. "నిరంతరము కృష్ణునియొక్క వేణునాదము మా చెవులయందు నిండి వుంటున్నది. ఇంకొక శబ్దము మా కర్ణ రంధ్రములద్వారా చేరటానికి అవకాశము లేదు. మా కన్నులనిండా ఆ దివ్య సుందరమూర్తియైన కృష్ణుని విగ్రహము నిండి వుంటున్నది. తేజరిల్లుతూ వుంటుండాది. ప్రకాశిస్తూ వుంటుండాది. యీ కన్నులు మరొక వస్తువును చూడలేవు. నిరంతరము మృదుమధురమైన కృష్ణనామము మా నాలుకపైన నాట్యమాడుతూ వున్నది. కనుక, యింకొక నామమును యీ నాలుక వుచ్చరించలేదు. మధురాతి మధురమైన కృష్ణ ప్రేమతో మా మనసులు నిండి వుంటున్నాయి. మా హృదయమంతయు కృష్ణుని మధురమైన వేణునాదముతో, మధుర ప్రేమతో నిండి అతని మధుర కీర్తనలోపల, మధుర శ్రవణములోపల మేము మునిగి వున్నాము. మరొక యోగము అక్కర లేద"నింది. ఈ మాటలు విన్నంతనే ఉద్ధవునికి చాలా ఆనందము కల్గింది. భగవత్ తత్త్వమనేది విద్యవల్లకానీ, పాండిత్యమువల్లగానీ, తెలివితేటలవల్లగానీ లభించేది కాదని తనలో తాను యోచించుకున్నాడు. కేవలము భగవత్ ప్రేమతో మాత్రమే దీనిని పొందుటకు సాధ్యమవుతుందని తాను నిశ్చయించుకున్నాడు. ఈ భావములను తనలో తాను గుర్తించుకొని గోపికలయొక్క భక్తి ప్రపత్తులను తనలోతాను యెంతనో వర్ణించుకున్నాడు.

ఈ సందర్భంలో మరొక ప్రశ్న వేశాడు, యీ ఉద్ధవుడు, "మీరు పుష్పములను ప్రశ్నిస్తున్నారు. మొక్కలను విచారిస్తున్నారు. పొదలంతా వెతుకుతున్నారు. ఏ రీతిగా కృష్ణునియొక్క సంబంధ బాంధవ్యములను కలిగి వుండాలని మీరు ఆశిస్తున్నారు?" అని. అందుకు గోపికలు "విశ్వమే భగవంతునియొక్క స్వరూపము. కొండలు, అడవులు, వృక్షములు అన్నియుకూడను భగవంతునియొక్క ఆకారములే! 'ఏకోహం బహుస్యాం' అని

sri sathyasai vahini amrutam

భగవంతునియొక్క సంకల్పముచేతనే సృష్టి సర్వస్వము ఆవిర్భవించింది. ప్రతి వస్తువునందును, ప్రతి అణువునందును మా పరమాత్మను మేము పొందాలి" అనే ఆశను వెలిబుచ్చుతూ వచ్చారు. అలాంటి తత్త్వములోపల భగవంతుని సాక్షాత్కరింపజేసుకోవాలని, భగవంతునితో యేకత్వమును పొందాలని గోపికలు ఆశించారు.

**వృక్షంబువై నీవు వర్థిల్లుచుండిన**
**వల్లికనై నేను అల్లుకొందు**
**పుష్పంబువై నీవు పాలుపొందుచుండిన**
**తుమ్మెదనై నేను తిరుగుచుందు**
**అనంత ఆకాశమే నీవైన**
**చిన్ని చుక్కగ నేను చెలగుచుందు**
**నిండు సముద్రుడే నీవై యుండిన**
**వాహినియై నేను ఐక్యమగుదు**
**మేరు పర్వత భవ్యమేదిని నీవైన**
**సెలయేటినై నేను చెలగుచుందు**

ఈ విధంగా సాగిపోయాయి గోపికల మనోభావాలు. కృష్ణ సాన్నిధ్యము, కృష్ణునితో ఏకత్వమును తప్పించి ఇతరమేదీ వారు కోరుకోలేదు. "ఏదో విధముగా కృష్ణునితో మేము చేరిపోవాలి. కృష్ణునితో చేరివుండటమే మాయొక్క అమృతత్వము. కృష్ణునితో చేరి వుండటమే మా ముక్తి. ఎడబాటును ఏ క్షణమందుకూడను మేము ఆశించము. కారణమేమనగా మేము అతనియొక్క ప్రతిబింబములమే" అనుకున్నారు, గోపికలు. ఇట్టి అవినాభావమునే వేదములు "తత్త్వమసి, ప్రజ్ఞానంబ్రహ్మ, అయమాత్మ బ్రహ్మ, అహంబ్రహ్మాస్మి" అనే మహావాక్యములద్వారా నిరూపిస్తూ వచ్చినాయి. యీ మహావాక్యములన్నికూడను 'తాను యిదియే; యిదియే తాను' అనే యేకత్వాన్ని నిరూపిస్తూ వచ్చాయి.

**అఖండమైన అద్వైతజ్యోతి మనయందే ఉండగా అల్ప విషయాలను ఆశించటము**

srisathyasaivachanamrutam

## అజ్ఞానము

యేకత్వమును అర్థము చేసుకొనలేని మానవులు యీనాడు భిన్నత్వమును అభివృద్ధిపరచుకొని దైవత్వమును విస్మరించి, జీవితములో అనేక రకములైన కష్టములకు గురౌతున్నారు. మృగములందు, పశుపక్ష్యాదులందుకూడా దైవత్వమనేది స్పష్టముగా గోచరిస్తూ వుండాది. ప్రతి అణువునందు, ప్రతి క్రిమి కీటకాదులయందుకూడా దైవత్వము వుంటుండాది. చీమయందు, బ్రహ్మయందు దైవత్వము వుంటుండాదని త్యాగరాజు వర్ణించాడు. కాని, యిట్టి పవిత్రమైన యేకత్వమును మనము ఈనాడు అనుభవించటము లేదు. మాటలతో మాత్రమే వల్లించుతున్నాముకాని, క్రియాచరణలో శూన్యమైపోతున్నాము. అందువలన మన జీవితము అనేక విధములైన సమస్యలతోనిండి వుంటున్నాది. మన విశ్వాసము గాఢముగా లేదు. అవసరమొచ్చినప్పుడు మాత్రమే దైవము మనకు కావాలి. అవసరము తీరిన తరువాత దైవము మనకు అక్కరలేదు. ఇది కేవలము ఆకలైన సమయములో అన్నము తిన్నట్టుగా వుంటుంది. ఈ ఆకలి అప్పటికి అన్నము తిన్నంత మాత్రమున తీరేదికాదు. జీవించినంతకాలము ఆకలి వుంటుంది. యిదే విధముగనే 'పునరపి జననం, పునరపి మరణం'. యీ విధముగా జనన, మరణములమధ్య మన జీవితమును వ్యర్థము గావించుకున్న, ఈ జనన మరణములకు అతీతమైన అమృతత్వాన్ని పొందేదెప్పుడు? కనుక, యీనాడు మనము గుర్తించవలసిన విషయము దైవత్వమునకు జీవత్వమునకును యేకత్వమనేది వున్నది అనే సత్యాన్ని. ఈ సత్యాన్ని మనము విశ్వసించక, ఆచరించక యెన్ని విధములైన సాధనలు సల్పినప్పటికిని మనము చేరవలసిన గమ్యమును చేరలేము. సర్వస్వము మనయందే వుంటుండికూడను మరొక ప్రదేశమునందు వెదకటానికి ప్రయత్నించటము అజ్ఞానమునకు ప్రథమ లక్షణము. పెరటియందు కామధేనువునుంచుకొని ప్రక్కయింటికి పాలకోసం వెళ్లటము యెంత వెఱ్ఱితనము! కామధేనువుయొక్క తత్త్వము గుర్తించలేనివాడే యీ విధమైన చర్యలకు పూనుకుంటాడు.

**ఇంటియందు జ్యోతి వెలుగుచునుండ**
**పరుల యింటి కగ్గి కరుగనేల?**

srisathyasaivachanamrutam

ఆ దివ్యజోతి, ఆ పరంజ్యోతి, ఆ అఖండజ్యోతి, ఆ అద్వైతజ్యోతి మనయందే వుంటుండగా యేదో అల్పమైన జ్యోతులకోసము పరులను ఆశ్రయించి మన జీవితమును వ్యర్థము గావిస్తున్నాము. ఇదే పెద్ద అజ్ఞానము.

**పరిపూర్ణావతారమునకు నిర్వచనం**

దైవత్వమనేది మన హృదయస్థాయిలో వుంటుండాది. ఇట్టిదైవత్వమునే కొందరు కృష్ణ తత్త్వమన్నారు. కేశవాయనమః, నారాయణాయనమః, మాధవాయనమః, మధుసూధనాయనమః అనే యీ నామములన్నింటియందు కృష్ణనామము పరిపూర్ణ అవతారతత్త్వమునకు ప్రతీక అనికూడను నిర్ణయము చేస్తూ వచ్చారు. కృష్ణుడు పరిపూర్ణ స్వరూపుడు, పరిపూర్ణ అవతారము అని చెపుతూ వచ్చారు. దీనికి కారణము యేమిటి? అవతారములన్నియు ఒక్కటే అయినప్పటికి కృష్ణావతారము పరిపూర్ణావతారము అనటంలో వున్న విశిష్టత యేమిటి? నిజానికి, యిది పూర్ణావతారమని, యిది అంశావతారమని, ఇది కాలావతారమని ఇలా అవతారములలో భేదములు లేవు. కాలానుగుణ్యముగా, దేశపాత్రలననుసరించి, ఆ పరిస్థితులను స్థితిగతులను పురస్కరించుకొని అవతారముయొక్క తత్త్వము కొంతవరకు మాత్రమే ప్రకటించబడుతుంది. అయితే భగవంతుని అవతారములన్నీ 'పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణ ముదచ్యతే' అని, అన్నీ పూర్ణమే! మనము కేవలము క్వాంటిటీని చూచి చిన్నది, పెద్దది అని భావిస్తున్నాము. ఇక్కడ క్వాలిటీ అనగా భగవత్తత్త్వమును మనము విచారించాలి. దైవత్వము అన్ని అవతారములందుకూడను పూర్ణత్వముగనే వుంటుంది. అయితే కొన్ని కొన్ని సందర్భములయందు రూపనామములు పురస్కరించుకొని దీనికి అనేకరకములైన వ్యాఖ్యానములు చేస్తూ, అర్థములు కల్పిస్తూ వచ్చారు, పండితులు. 'కృష్ణః' అనే పదములో ఆకర్షణ వున్నది. (కర్షతీతి ఇతి కృష్ణః). కృష్ణనామము. క, ర, ష, ణ, అ అనే ఐదు అక్షరములతోకూడినది. ఇది అనంతమైన దివ్యత్వముతోకూడి వుంటుండాది. 'క' అనగా కమలాకాంతుడు. ఇంక కమలేశ్వరుడు, కమలగర్భుడు అనికూడా చెప్పవచ్చును. సూర్యోదయమైన తక్షణమే కమలములు విచ్చుకుంటాయి. అందువలన

srisathyasaivachanamrutam

కమలబాంధవుడనికూడను ఒక అర్థము వుంటుండాది. అనగా దైవత్వమనేది మనలో ఆవిర్భవించిన తక్షణమే హృదయకమలము వికసిస్తుంది. కనుక, 'క'కారమనేది వికసింపజేసే సూర్యతత్త్వముగా తీసుకున్నారు. 'ర' అనగా రమింపజేసేది. దీనిని రామతత్త్వముగా తీసుకున్నారు. 'ష' అనగా షడ్గుణైశ్వర్యసంపన్నుడైన విష్ణుతత్త్వముగా భావిస్తూ వచ్చారు. 'ణ' అనేది నరసింహావతారముగా భావిస్తూ వచ్చారు. అనగా నరుడు, మృగము రెండింటియొక్క ఏకత్వముగా భావిస్తూ వచ్చారు. 'అ' అనగా అక్షర స్వరూపుడైనవాడు, క్షయము లేనటువంటివాడు. కనుక, యిలాంటి అక్షర పరమైన అర్థములను పురస్కరించుకొని కృష్ణావతారము పరిపూర్ణత్వముతో కూడినదని భావిస్తూ వచ్చారు.

మరికొంతమంది 'కృష్ణ' నామమును ఆనందతత్త్వముగా తీసుకుంటూ వచ్చారు. సత్, చిత్ ఆనందస్వరూపుడు అన్నారు. 'కృష్ణ' అనగా నల్లనివాడని అర్థము. అజ్ఞానమును పరిహారము గావించే సత్‌చిత్ ఆనంద స్వరూపుడే కృష్ణుడని కొందరు భావించారు. ఈ విధంగా పేర్లకు ఎన్ని అర్థములైనా మనము తీయవచ్చు. ఈ పేర్లు అన్నీ పెట్టినవేగాని పుట్టినవిగావు. దైవత్వము సర్వత్రా, సర్వకాలములందు యేకత్వముతో నుండిన పూర్ణత్వమే! మానవులు వారివారి తెలివితేటలను, భక్తి ప్రపత్తులను ఆశ్రయము చేసుకొని భగవంతుని అనేక విధములుగా వర్ణిస్తూ వచ్చారు. ఎన్ని విధములుగా వర్ణనలు గావించినప్పటికిని అవి వారియొక్క అభిరుచులు మాత్రమేగాని దైవముయొక్క నిజతత్త్వములు కాదు. సముద్రములో అనంతమైన జలము వుంటుండాది. ఎవరెవరెంతెంత పాత్రను తీసుకుపోతారో ఆ పాత్రకు సరిపడ మాత్రమే నీరును తీసుకు రాగలరు. అదే విధముగా భక్తులు, పండితులు, దాసులు యిలాంటివారు వారివారి భావోద్రేకములచేత భగవంతుని తత్త్వమును, గుణగణాలను అనేక విధములుగా వర్ణిస్తూ, వ్యాఖ్యానిస్తూ, భావించుకుంటూ వచ్చారు. ఆకాశములో ఎన్నో పక్షులు యెగురుతూ వుంటాయి. వాటి వాటి రెక్కల బలమును పురస్కరించుకొని ఆ స్థాయికి పోయి ఎగురుతూ వుంటాయి. తిరిగి క్రిందకు వచ్చి పడుతూ వుంటాయి. అదే విధముగా పండితులు వారి, వారి పాండిత్యముచేతను, విద్యాకుశలతచేతను దైవత్వమును అనేకరకములుగా వర్ణిస్తూ

sri sathyasai vachanamrutam

రావచ్చును. ఇవి కేవలము వారి భావరాగములే కానీ భగవంతునియొక్క నిజతత్త్వము కాదు. భగవంతుని వర్ణించటము ఎవరి తరము కాదు. మరి, ఆ పండితులే "యథోవాచో నివర్తంతే అప్రాప్యమనసా సహ', అనగా భగవత్తత్త్వము మనస్సుచేతగానీ వాక్కుచేతగానీ వర్ణింప, ఊహింప సాధ్యము కాని తత్త్వము అని చెపుతూ వుంటారు కదా! కనుక, దైవత్వమును మనము ప్రత్యేకముగా భావించుకొనకుండా, మానవత్వము దైవత్వము రెండూ వేరైనవిగా విశ్వసించకకుండా దైవత్వము, మానవత్వము యేకత్వముతోకూడిన బింబప్రతిబింబములనే సత్యాన్ని గుర్తించాలి.

**భక్తుడు లేక భగవంతుడు లేదు, భగవంతుడు లేక భక్తుడు లేడు**

ఒక చిన్న ఉదాహరణము. ఒక విత్తనము వుంటుండాది. అది రెండు బద్దలుగా వుంటుండాది. ఆ రెండు బద్దలు చేరినప్పుడే యిది మొక్కగా తయారవుతుంది. ఇందులో యే బద్ద వేరయినప్పటికిని యిది మొక్కగా మొలవలేదు. అదేవిధముగా జీవాత్మ, పరమాత్మ అనే రెండు బద్దలు చేరినప్పుడే సృష్టి అనే వృక్షము యేర్పడుతూ వుంటున్నాది. భక్తుడు లేక భగవంతుడు లేదు, భగవంతుడు లేక భక్తుడు లేడు. భగవంతుడు యేవిధముగా భక్తులను సృష్టిస్తున్నాడో, భక్తుడుకూడను భగవంతుని ఆ విధముగా తన భావనా ప్రపంచములో సృష్టించాలి. దీనికే 'ధ్యానము', అని పేరు పెట్టుకుంటూ వచ్చారు. అనగా తనయందు ఆ భగవంతుని రూపనామములు చిత్రించుకుంటూ తనలో వాటిని భావించుకుంటూ ఆ రూపాన్ని సాక్షాత్కరింప చేసుకోటానికి తగిన కృషి చేయటం. కనుక, దైవమే కేవలము సృష్టికర్త అని చెప్పుటకు వీలు కాదు. దైవత్వాన్నికూడను సృష్టింప జేసే మానవత్వము అతి పవిత్రమైనది. అందువలననే 'జంతూనాం నరజన్మ దుర్లభమ్' అన్నారు. ఈ సూక్తిని ఎక్కడో ఒక కుక్క వినిందట పాపం! "ఏమిటి, 'జంతూనాం నరజన్మ దుర్లభమ్' అంటారా? మా జంతువులకంటే మానవుడు యేమంత గొప్పవాడు, ఎట్లా గొప్పవాడు? కాదుకాదు, మేమే గొప్పవారమనుకుంది. కారణమేమనగా పట్టెడన్నము కోసమని వారి కొంపను కాచుకుంటూ, వారి చుట్టూ తిరుగుతూ వారు కొట్టినా, తిట్టినా పిలిచిన తక్షణమే తోకలనాడించుకుంటూ వెంటపోతున్నాది మా జాతి. యీ కృతజ్ఞత మానవునికి వుందా?

srisathyasaivachanamrutam

భగవంతుని తిండి తింటున్నారు. భగవంతుడిచ్చిన జలమును త్రాగుతున్నారు. భగవంతుడిచ్చిన చల్లనిగాలి పీలుస్తున్నారు. సర్వము భగవంతునియొక్క ప్రసాదమే! దానిని అనుభవిస్తూ భగవంతుని మరచిపోతున్నారు. కౄరులై ఉపకారము చేసిన భగవంతునికే అపకారము తలపెడుతున్నారు. మాకైనా కృతజ్ఞత వుంది, కాని, మానవులు కృతఘ్నులుగా తయారౌతున్నారు. కాబట్టి మాకంటే మానవులు ఎట్లా గొప్పవారు అవుతారు? మా యజమానులు మమ్ములను అనేకరకములుగా హింసించినప్పటికిని కృతజ్ఞతచేత మా పేరు పిలిచిన తక్షణమే తోక ఆడించుకొనుచు వారియందు వినయవిధేయతలను ప్రకటిస్తున్నాము. కానీ, మానవుడు మా పేరు విన్నంతమాత్రమున ఛీ ఛీ ఛీ అని మమ్మల్ని దూరము కొడుతున్నాడు. నిజానికి మానవునే ఛీ ఛీ ఛీ అని దూరము చెయ్యాలి కాని మమ్మలిని చేయటానికి వీలు లేదు. మేము అబద్ధాలు ఆడటంలేదు. అన్యాయములు సలపటంలేదు. అక్రమములో ప్రవేశించటంలేదు. మాకు దురాశ అంతకంటే లేదు. ఇలాంటి త్యాగమయమైన మా జీవితాన్ని చులకనగా భావించటము మానవత్వానికి తీరని అవమానము. ఎన్ని చదువులు చదివి యేమి ప్రయోజనము, ఎన్ని పదవులు వుండి యేమి ప్రయోజనము? ఎంత తెలివితేటలు వుండి ఏమి ప్రయోజనము? మాకున్న కృతజ్ఞత మానవులకు లేకుండా పోతున్నాది. కనుక, జంతూనాం నరజన్మ దుర్లభం అని ఎందుకు? 'జంతూనాం శునక జన్మ దుర్లభం' అని చెప్పుకోవాలి", అనుకున్నది.

## దేహము ఒక రథము, ఆత్మ రథికుడు

యీనాడు కుక్కలకంటే హీనమై పోతున్నారు, మానవులు. ఎక్కడ చూచినా స్వార్థము, ఆడంబరము. ఇలాంటి వారు భక్తులము, భక్తులము అంటే సరిపోతుందా? వీళ్లు భక్తులు యెట్లా అవుతారు? ఎన్ని సాధనలు చేసినా నీ స్వార్థము, స్వప్రయోజన నిమిత్తమై ఆచరిస్తున్నావే కాని దైవానుగ్రహము కోసమని, దైవానందము నిమిత్తమై నీవు ఆచరించటం లేదు. నీవు దైవాంశమను సత్యమును గాఢముగా విశ్వసించినప్పుడు యీ స్వార్థ స్వప్రయోజనములను తప్పక త్యజించుతావు. దేహము ఒక రథము. ఆత్మ రథికుడు. ఈ రెండింటియొక్క యేకత్వమును మనము అనుభవించాలి. మానవులయందు అనేక

sri sathyasaivahini.in

భేదములుండవచ్చు. ఇంత సృష్టిలోపల యే యిద్దరు మానవులు సమానముగా కనుపించేవారు లేరు. ఏవో కొన్ని భేదములు కనిపిస్తూనే వుంటాయి. కవల బిడ్డలయందుకూడను భేదములు కనుపిస్తుంటాయి. ఇటువంటి భేదభావములు అభివృద్ధిపరచేవారు లోకములో కోకొల్లలు కలరు. కాని, అన్నింటియందు వున్న యేకత్వమును నిరూపించేవాడు ఒక్కడు ఉన్నా చాలు, మనకు. ఆహార, నిద్ర, భయ, మైథునాదులయందు సర్వులు సమానమే! జనన మరణములందు సర్వులు సమానమే! కోటీశ్వరుడుగానీ, కూటిపేదగాని అందరియందువున్న ఆత్మతత్త్వము ఒక్కటే! బైరాగి శాస్త్రి చెప్పాడు, 'అనేక పాత్రలలోపల చంద్రునియొక్క ప్రతిబింబము కనుపిస్తూ వుంటుండాది', అని. కానీ, అది ప్రతిబింబము మాత్రమే! ఈ ప్రతిబింబము యొక్కడకు పోయి చేరుతుండాది? బింబములోనే చేరుతుండాది. అదే విధముగనే యీ దేహములన్నీకూడను కొన్ని పాత్రల వంటివి. ఈ పాత్రలయొక్క ప్రమాణములు వేరువేరుగా వుండవచ్చును. కానీ, అన్నింటియందును ప్రతిబింబించేది ఆత్మ ఒక్కటే! అట్టి యేకత్వమైన ఆత్మతత్త్వాన్ని మనము అభివృద్ధి పరచుకోవాలి. దానిని అభివృద్ధి పరచుకోకుండా అహంకారముచేత నీ పదవులు, నీ విద్యలు, నీ అధికారములు యివా నీవు యోచించవలసినవి? ఇవన్నియూ క్షణభంగురములు. తుమ్మునంతలో తూలిపోవు తొమ్మిది తొఱ్ఱల తోలుబొమ్మలవంటివి. ఇవి కదలిపోయే మేఘములవంటివి. కరగిపోయే ఐస్ వంటివి. ఇలాంటి జీవతత్త్వాన్ని నీవు సత్యముగా భావించుకొని నిత్య, సత్య, నిర్మలమైన ఆత్మతత్త్వాన్ని విస్మరిస్తున్నావు. యివి యేనాటికి నీ వెంట, జంట, యింట వుండవు. ఏనాటికైనాకూడను మరువనిది, విడువనిది, తరగనిది ఒక్కటే, అదే ఆత్మతత్త్వము. అలాంటి నిత్యసత్యమైన దానిని ఆధారముగా చేసుకొని అసత్యము, అనిత్యము అయిన జగత్ వ్యవహారములను మిథ్యగా భావించుకొని జీవయాత్ర మనము సాగించుకోవాలి. ఈ జగత్తు శాశ్వతము కాదు. పుట్టకపూర్వము యీ జగత్తు మనకు లేదు. మరణించిన తరువాత యీ జగత్తు లేదు. ఈ జనన, మరణములకు మధ్యలో వచ్చి చేరినదే యీ జగత్తు. ఇలాంటి వచ్చేపోయే జగత్తు నిమిత్తమై మనము అనేక విధములుగా భ్రమలు పెంచుకొని మన నిజ స్వరూపమైన ఆత్మతత్త్వాన్ని మనము మరచిపోతున్నాము. కనుక, మనము స్వస్వరూప సందర్శనమును అనుభవించటానికి

sri sathyasai vachanamrutam

తగిన కృషి చెయ్యాలి. ఈ జగత్తునందు శాశ్వతమైన ఆనందము మనకు లభించదు. దీనిపేరే 'అనిత్యం, అసుఖం, లోకం'. యిలాంటి అనిత్యము, అసత్యము అయిన జగత్తునందు నిత్యసత్యమైన ఆనందమును కోరటము పెద్ద అజ్ఞానము.

**ఆత్మతత్త్వమును ఆశ్రయించినప్పుడే సర్వస్వమును లోబరచుకున్నవారమవుతాము**

మన చదువులందు, తెలివితేటలందు, ఆచరణలందు, అనుష్ఠానములందు, ఆలోచనలందు, అనుభూతియందు ఆత్మతత్త్వము ఒక్కటి మాత్రమే వుంటుండాది. దానిని మాత్రము ఆనందముగా మనము ఆశ్రయించినప్పుడు సర్వస్వాన్నికూడను మనము లోబరచుకొన్నవారమవుతాము. మనయొక్క యింద్రియములుకూడను నిగ్రహించుకున్నవారమవుతాము. ప్రహ్లాదుడు ఆరు సంవత్సరముల పిల్లవాడు. దైవత్వము తనలో ప్రకటించటముచేత, ప్రభవించటంచేత, ప్రకాశించటంచేత తండ్రికికూడను బుద్ధులు నేర్పే పుత్రునిగా తయారయ్యాడు. మంచి విషయాలు బోధించటానికి వయస్సు ప్రధానము కాదు, ప్రమాణముకాదు. కులము, గోత్రము మనకు ఆధారము కాదు. ధనము అవసరము లేదు.

**వాల్మీకి ఎవని వంశమునందలివాడు**
**నందుడు ఏ పల్లెయందు పుట్టె**
**ధర కుచేలుండు ఎంత ధనము కల్గియుండె**
**గజరాజు యేవిద్య కల్గియుండె**
**వసుధ ధృవుండెంత వయసు కల్గియుండె**
**శబరి యెంత శక్తి కలిగియుండె**
**విదురునకెంతటి వితరణ మతి యుండె**
**తిమ్మని కెంత తెలివియుండె**

దైవ ప్రార్థనచేతనే, దైవప్రేమచేతనే యీ విలువను వారు సంపాయించుకున్నారు. కోతి కేవలము చంచలత్వానికి పుట్టినిల్లు, పెట్టినపేరు. కానీ, రాములపైవున్న విశ్వాసమే తాను బలము చేకూర్చుకోగలిగింది. హనుమంతుడు గుణవంతుడు, బలవంతుడు. యిలాంటి

sri sathyasai vachanamrutam

వాడైనప్పటికిని తన బలముపైన, తన గుణముపైన తాను ఆధారపడక రాములపైన మాత్రమే తనయొక్క విశ్వాసాన్ని ఉంచి తన సర్వస్వాన్ని ధారపోసుకున్నాడు. ఇతను మహా గుణవంతుడు, చాలా బలవంతుడు. మహాశాంతవంతుడు. అతనికి ఈ టైటిల్సు అంతా వున్నాయి. అలాంటివాడు లంకలో ప్రవేశించినప్పుడు రాక్షసులంతా ప్రశ్నిస్తారు: "ఇంత చిన్న కోతివైన నీవు యింత పెద్ద బలముతో యిన్ని విధముల రాక్షసులను జయిస్తున్నావు, నీవెవరయ్యా?" అని. రామకార్యములో అతను తనయొక్క బలాన్ని, తన గుణాన్ని, తన శాంతమును యేమాత్రము విశ్వసించలేదు. ఒక్కటి మాత్రమే చెప్పాడు, "దాసోహం కోసలేంద్రస్య" అని. రామచంద్రునియొక్క దాసుడను అన్నాడు. ఇప్పుడు మనవారు ఎవరైనా నీవెవరయ్యా అంటే I am so and so అని ABC నుండి Z వరకు డిగ్రీలు చెప్పుకుంటూ వస్తారు. ఇంకా ఎన్నెన్నో చెప్పుకుంటారు. అవన్నీ చెప్పుకుంటేనేగాని వారికి బలము చేకూరదని భావిస్తారు. ఇవా బలాలు? యివి దుర్బలాలు, నిజానికి. దమ్మిడీకి పనికిరానివి. పదవులు పోయిన తరువాత వీరిని బజార్లో పెట్టి అమ్మినా కొనేవారు వుండరు. నీ నిజమైన బలము, నీ నిజమైన పదవి ఆత్మస్వరూపము. 'నేను అమృతపుత్రుడను, దైవముయొక్క అంశమును', అని చెప్పుకోటమే నిజమైన గౌరవము. ఇలాంటి ధైర్యసాహసాల్ని నిజతత్త్వాన్ని మనము గుర్తించటానికి ప్రయత్నించాలి. యీనాడు మన పని జరిగినా భగవంతునికి నమస్కారము చేస్తున్నాము. విఫలమైపోయినా ఫోటోని తీసి లోపల పెట్టేస్తాము. ఈ వాంఛల నిమిత్తమై భగవంతుని సంయోగవియోగములను అనుభవిస్తారా? నిజానికి భగవంతుని దగ్గర మన శక్తియుక్తులు ఏపాటివి?

**బ్రహ్మాండమంతట ప్రబలుచుండిన నీకు**
**ఆలయము నమర్చ అలవియగునె**
**కోటి సూర్యులకాంతి మేటికల్గిన నీకు**
**ప్రమిద దీపము నెవరు పట్టగలరు**
**అజహరాదులకైన అందనివాడవు**
**నీరూపు కనుగొన నెవరితనము**
**సర్వజీవులయందు సంచరించెడి నీకు**

sri sathyasai vachanamrutam

**సరియైన పేరిడ సాధ్యమగునా**
**బ్రహ్మాండమంతయు బొజ్జలోనున్నట్టి నీకు**
**భక్ష్యభోజ్యము లెవరు పెట్టగలరు**

ఈనాడు మనము భగవంతునియొక్క కేవలము ఒక్క రూపనామమునే ఆధారము చేసుకుంటున్నామేగాని దివ్యమైన ప్రేమతత్త్వాన్నిగాని, సత్‌చిత్ ఆనందాన్నిగానీ గుర్తించుటకు ప్రయత్నించటంలేదు. కృష్ణతత్త్వాన్నికూడను కంసుడు ఆ రీతిగానే భావిస్తూ వచ్చాడు. "ఏదో చిన్న పిల్లవాడు; కొన్ని రకములైన శక్తులు కల్గి అన్ని విధములైన మాయలు సలుపుతున్నాడు; ఇది దైవశక్తి కాద"ని చెప్పి వాదించాడు. ఇంక, శిశుపాల దంతవక్త్రాదులు చెప్పనక్కరలేదు. రాజసూయయాగానంతరము ధర్మరాజు కృష్ణునికి పాదపూజ చేసి రాజ్యమును పరిపాలించటానికి ఈతని ఆజ్ఞను గొనుటకు ప్రయత్నించగా శిశుపాలుడు చెపుతున్నాడు:

**స్నానంబుజేయు ఆ జవరాండ్ర చీరలు**
**కాజేసినందుకా పూజ నీకు**
**గొల్లపూబొండ్లతో జల్లులాడిననాడు**
**హర్షించినందుకా అర్ఘ్యమిడుట**
**చాలునిక కట్టిపెట్టు పంచాంగ మింక**
**పొగడుకొనబోకు చాలించు మూయినోరు**
**చాలదీనాల్క శ్రీ కృష్ణు సన్నుతింప**
**నూరు చీల్కులు చేతు....**

నన్నాడు. ఇలాంటి దుర్మార్గముకూడను అనేక విధములుగా అభివృద్ధి అవుతుంటాది. కేవలము దేహతత్త్వాన్ని, లౌకిక సంబంధమైన జగత్ తత్త్వాన్ని వారు యోచిస్తూ వుంటారు. అంతర్‌శక్తిని, ఆత్మ తత్త్వాన్ని, ఆనంద స్వరూపాన్ని గుర్తించటానికి తగిన శక్తిమంతులు కాలేకపోతున్నారు. ఇది యుగయుగములనుండికూడను కొనసాగుతూ వస్తున్నది. ప్రతి అవతారమునందుకూడను యిలాంటి ద్వంద్వములు బయలుదేరుతూ వస్తున్నాయి.

srisathyasaivachanamrutam

## హృదయధర్మము మానవునిలో క్షీణించిపోతున్నది

కృష్ణ జన్మాష్టమి అనగా ఏదో ఒక జ్ఞాపకార్థముగా మనము ఆచరించుకోటముగాని కృష్ణునికి జన్మమేలేదు. భగవంతుడు ధర్మసంస్థాపన నిమిత్తమై అవతరిస్తాడని మనము భావిస్తున్నాము; దుష్టులను శిక్షించటము, శిష్టులను రక్షించటము అని. యిది కేవలము కొంతమంది విశ్వాసము మాత్రమే. ధర్మమంటే యే ధర్మము? ప్రాకృతమైన ధర్మసంరక్షణ కోసము వస్తున్నాడా? అట్లైతే త్రేతాయుగములో ధర్మము రక్షించినప్పుడు, ద్వాపరయుగములో యెందుకు క్షీణించి పోయింది? ద్వాపరయుగములో ధర్మము రక్షించినప్పుడు తిరిగి కలియుగములో ఎందుకు ధర్మము నశించిపోవాలి? ఇది లౌకికమైన ధర్మమునకు సంబంధించినది కాదు. ఊర్ధ్వధర్మమనేది ఒకటి వుంటున్నాది. అదే హృదయ ధర్మము. అట్టి హృదయ ధర్మము మానవునిలో దినదినమునకు క్షీణించిపోతుండాది. ఏ రీతిగా క్షీణించిపోతున్నాది? మన దృష్టి, బహిర్దృష్టి గావించుకోటంచేత విషయములందు మాత్రమే ప్రవేశించే మనస్తత్వాన్ని మనము అభివృద్ధి పరచుకుంటున్నాము. అంతర్దృష్టిని మనము అభివృద్ధి పరచుకోవాలి. ఎంతకాలము మనము బహిర్దృష్టిని అభివృద్ధి పరచుకొందుమో అంతకాలము 'పశ్యతీతి పశుః' అన్నట్లుగా మనము బయట దృష్టి గలిగి పశువులుగా మారిపోతున్నాము. ఎవడు అంతర్దృష్టిని అలవరచుకొనునో వాడే మానవుడు. ఎవరు ఎంత వర్ణించినప్పటికి తనలో వున్న మంచి, చెడ్డలు తనకు మాత్రమే గోచరమవుతాయి. తనయొక్క ప్రవర్తన, తనయొక్క నిజతత్త్వములను గుర్తించుకొని తనకు తాను తృప్తి పడే తత్త్వమే నిజతత్త్వము. అదే self satisfaction. నేను మంచిగా వున్నానని నీవు నోటితో చెప్పవచ్చును. కాని నీవు యెంతమంచిగా వున్నావో నీకు మాత్రమే తెలుసు. ఈ self అనగా యేమి? దేహమునకా self ? కాదు. ఆత్మ, అదే self. దేహమే నేననే selfishness పోవాలి. ఆత్మయే నేను అనే భావన రావాలి. మనము యీ దేహభ్రాంతితో కాకుండా ఆత్మ భ్రాంతితో జీవించటానికి ప్రయత్నించాలి.

## తనను తాను వెతుక్కోలేనివాడే అజ్ఞాని

మనము మన యిష్టాయిష్టములపైన ఆధారపడి దైవత్వాన్ని సంయోగవియోగములతో

srisathyasaivachanamrutam

అనుభవిస్తున్నాము. పచ్చగడ్డి చేతిలో చూపుతే పశువైనా పరిగెత్తి వస్తుంది. తుంటకఱ్ఱ చేతిలో తీసుకుంటే పశువైనా పరుగెత్తి పోతుంది. ఇస్తానంటే రావటము, కొడతానంటే పరుగెత్తటము యివి పశులక్షణాలు. ఇచ్చినా, కొట్టినా, తిట్టినా అన్నింటికికూడను సహించుకొని వుండేదే నిజమైన సహన ధర్మము. 'సహస్ర శీర్షాః పురుషః సహస్రాక్ష సహస్రపాత్'-అన్ని తలలు, అన్ని కన్నులు, అన్ని చేతులు అతనివే! అన్నీ తనవే అయినప్పుడు యింక నాది అనేది ఎక్కడవుంది? అన్ని కనులు అతనివే! ఏది చూచినా అతనే! ఎవరో నిన్ను హాస్యము చేశారనుకో! వేరే ఎవరో రెండవ వ్యక్తి నిన్ను హాస్యము చేశాడని నీవు భావించుకోకూడదు. 'నాయందు ఏ దైవత్వమైతే వుందో అదే దైవత్వము నన్ను హాస్యము చేసింది', అనుకో! అందులో, యిందులో వున్నది ఒక్కటే! నిన్ను ఎవరైనా విమర్శించినారనుకో, ఎవరిని విమర్శించుచున్నాడు? తనను తాను విమర్శించుకుంటున్నాడు. వున్నది ఒక్కటే, రెండు లేవుకదా! కనుక, యిలాంటి ఆత్మభావాన్ని దినదినమునకు పెంచుకుంటూ పోవాలి. ఇలాంటి భావములను పెంచుకున్నప్పుడు రాగద్వేషాలకు యేమాత్రముకూడను అవకాశము లేకుండా వుంటుంది. మన మనస్సులో వుండిన లోపము ఒక్కటే, అన్నాడు వేమన. మానవుడు పిచ్చిపట్టి తిరుగుతున్నాడు. తనయొక్క నిజ తత్త్వమును తాను తెలుసుకోటం లేదు. యిది పిచ్చి పట్టటం కాదా! తన చేతియందున్న కడియమును తాను మరచి ఎక్కడో ఎక్కడో అని వెదుకుకోటం యిది అజ్ఞానముయొక్క లక్షణము. నీవు దేనిని వెదుకుతున్నావో, దేనిని ఆశిస్తున్నావో, ఆ వస్తువు నీవే! నిన్ను నీవు మరచిపోతున్నావు. ఇందుకు కారణము, అజ్ఞానమనే అంధకారమే. ఈ అజ్ఞానమనే అంధకారములోపల నీకు యేమీ కనుపించదు. అన్నీ చూస్తున్నావు; కానీ, నిన్ను నీవు చూడవు. ఈ జాగ్రత అనే దీనిలో ప్రవేశించి అన్నింటిని వెదుకుతున్నావు; కాని, నిన్ను నీవు వెతుక్కోకుండా పోతున్నావు. తనను తాను వెతుక్కోలేనివాడే అజ్ఞాని. తనను తాను తెలుసుకుంటే సర్వము తెలిసినవాడై పోతాడు. అదే చిన్న పిల్లవాడైన ప్రహ్లాదుడు తండ్రికి బోధించినది:

**లోకములన్నియున్ ఘడియలోన జయించినవాడవు**
**యింద్రియానీకము చిత్తమున్ గెలువనేరవు**

sri sathyasai vahini

"నీయొక్క యింద్రియములు నీవు సాధించుకోకుండా ఎంతమంది రాజులను జయిస్తే వచ్చిన ప్రయోజనమేమిటి? నిన్ను నీవు సాధించుకున్ననాడే రాజ్యానంతా సాధించుకున్నవాడు, విశ్వాన్నంతా సాధించుకున్నవాడు అవుతావు", అన్నాడు.

**నేను దైవముయొక్క అంశమును అనే విశ్వాసమును పెంచుకోవాలి**

యిట్టి నిజతత్త్వాన్ని బోధించేదే కృష్ణునియొక్క తత్త్వము. సర్వము యేకత్వముగా వుంటున్నది. నేను మీయందే వుంటున్నాను. అదే "అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః". మీ దేహము నాశ్రయించి మీలోనే నేను వైశ్వానర రూపములో వుంటుండి అన్నింటిని జరుపుతూ వుంటున్నానన్నాడు. ఇలాంటి సత్యాన్ని మనము నిజముగా విశ్వసిస్తే దేవుడు బయట వున్నాడనే భావము మనలో యెందుకు వస్తుంది. శ్లోకాలు చదువుతున్నాము. కంఠస్థము చేస్తున్నాము. కాని, ఆచరణలో పెట్టలేకపోతున్నాము. ఆచరణలో పెట్టలేనప్పుడు ప్రయోజన మేమిటి? ఇంటిలో అన్ని వంటలు చేసి పెట్టుకున్నాము, ఉపవాసము చేస్తున్నాము. వంటలు చేసిన ప్రయోజనమేమిటి? వంటలు చేసినందుకు భుజించాలి. ఈ శ్లోకములు నేర్చుకున్నందుకు ఆచరించాలి. ఇలా ఆచరించని శ్లోకములు శోకానికే దారి తీస్తాయి. మనము కేవలము పదములను మాత్రమే వుచ్చరిస్తున్నాము. యథార్థమును మాత్రము గుర్తించటములేదు. కనుక, మొట్టమొదట పదములలోనున్న అక్షరములను, అక్షరములలోనున్న అర్థమును మనము గుర్తించాలి. అప్పుడే నీవు అక్షరస్వరూపుడవౌతావు. అక్షరాన్ని లోపలకు మ్రింగటము క్షరాన్ని మాత్రము అనుభవించటము, ఇది కేవలము ఆడంబరము మాత్రమే అవుతుంది. ఈ ఆడంబరము వుండినంతవరకు ఆత్మతత్త్వము చాలా దూరములో వుంటుంది. ఇలాంటివారు కోటి జన్మలు ఎత్తినప్పటికిని గుర్తించుకోలేరు. నేను దైవముయొక్క అంశమును అనే విశ్వాసాన్ని మనము పెంచుకోవాలి, మొట్టమొదట. నేను, దైవము ప్రత్యేకము కాదు అని గుర్తించాలి. ఈ రెండింటి ఏకత్వము మనము అభివృద్ధి పరచుకొని గుర్తించటానికి తగిన కృషి చెయ్యాలి. అప్పుడే మనము నిజమైన కృష్ణతత్త్వాన్ని మన హృదయమునందు ఆవిర్భవింపచేసుకున్నవారమవుతాము. కనుక, యీ చిత్తమును భగవంతునికి అర్పితము

sri sathyasai vachanamrutam

గావించుకొని, ఆ భగవత్తత్త్వము చిత్తములో ఆవిర్భవింపజేసుకొని ప్రతిష్ఠింపచేసుకోటానికి తగిన కృషి చెయ్యాలి.

## భగవత్తత్త్వమును సరిగా అర్థము చేసుకోలేకపోవటమే పెద్ద అజ్ఞానము

కృష్ణుని 'నవనీత చోరుడ'న్నారు. ఆ నవనీతము యేమిటి? మన హృదయమే! ఈ హృదయాన్ని అర్పితము గావించుకోటమే దైవమును స్వీకరించటము. మన హృదయాన్ని తాను స్వీకరించుకోటమే 'చోరత్వము' అని మనము అంటున్నాము. ఇది భక్తులు ప్రీతితో పెట్టుకున్న పేరేగాని భగవంతుడు యేనాటికి చోరుడు కాదు. నీకు తెలియకుండానే నీ వస్తువును అపహరించినప్పుడు అది చోరత్వమని చెప్పవచ్చు. కానీ నీకు తెలిపి, నిన్ను అడిగి నీ ద్వారానే దానిని పొందుతున్నాడు. నీవు గాఢ నిద్రలో వుంటున్నావు. నిన్ను ఆ గాఢ నిద్రనుండి మేల్కొలిపి తాను ప్రసాదించిన హృదయమును తనకు అర్పించుమని భగవంతుడు కోరుతున్నాడు. 'ఉత్తిష్ఠత, జాగ్రత, ప్రాప్యవరాన్నిబోధత', అన్నారు. ఈ విధంగా అజ్ఞానమనే తమస్సులో మునిగిన భక్తుని నిద్ర లేపి, అతనిలో హెచ్చరిక తెప్పించి అతని ద్వారానే ఆనందాన్ని అందుకుంటున్నాడు. అలాంటి సమయములో కృష్ణుడు చోరుడెట్లా అవుతాడు? ఒక వ్యక్తి నిద్రించే సమయములో ఎవ్వరికి తెలియకుండా ఒక వస్తువును అపహరించటము చోరత్వమంటారు. కృష్ణుడు అట్టివాడు కాదు. కనుక, ఇది భగవంతునికి ప్రీతితో పెట్టుకున్న పేరేగాని భగవంతుడు చోరుడని కాదు. సాధారణంగా భగవంతుని మనస్థాయికి తెప్పించుకొని అతనికి ఒక పెండ్లాము, అతనికి ఒక యిల్లు, అతనికి ఒక సంసారము యీ రకముగా వుండినట్టుగా పోల్చుకోటము, భగవత్తత్త్వమును సరైన రీతిగా అర్థము చేసుకొనలేకపోవటము, యిది పూర్తి అజ్ఞానము. భగవంతుడు మాయనే తన సతిగా భావించుకున్నాడు. ఆ సతిద్వారానే జగత్తును సృష్టించాడంటే తనకు ఒక సతి కావాలా సృష్టించటానికి? సంకల్పముతోనే సర్వము సృష్టించవచ్చు. ఇది మనుష్యులు భగవంతుని తమస్థాయికి తెప్పించుకొని తాము భగవత్తత్త్వమును అనుభవించటానికి చేసే ప్రయత్నము. సీత లంకకు కొనిపోబడిందని రాములు ఏడ్చినట్లుగా, పరితపించినట్టుగా, ఆమె లేకపోతే తినలేకుండా, నిద్రలేకుండా యేమిటి

sri sathyasaivachanamrutam

యింత హిస్టీరియానా భగవంతునికి? అని ఒకరికి సందేహము. భగవంతునికి యిలాంటి గుణాలు యెక్కడా లేవు. అలాంటి గుణములుంటే భగవంతుడు కానే కాడు. వీటియొక్క అంతరార్థములు వేరే వుంటున్నాయి. ఈ అంతరార్థములను విస్మరించి, పెడర్థములను అభివృద్ధి పరచుకొని ప్రపంచానికి చాటటానికి ప్రయత్నిస్తున్నారు. ఇది మహాపాపము. దైవగుణములు కాని వానిని ప్రచారము చేయడం మహాపాపముకదా! ఇది పుణ్యమని మనము అనుకుంటున్నాము; కాదుకాదు.

**(తేదీ 27-08-1986న పూర్ణచంద్ర సభామంటపములో భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము)**

sri sathyasai vachanamrutam